**శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలలో ప్రతిష్ఠాత్మకమైన 6 సంవత్సరాల ఫార్మా.డి (డాక్టర్ ఆఫ్ ఫార్మసీ) కోర్సుకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి అనుమతి...**

నగరంలోని ఎల్.యం.డి కాలనీలోని శ్రీచైతన్య ఫార్మసీ కళాశాలకు ప్రతిష్ఠాత్మకమైన 6 సంవత్సరాల ఫార్మసీ (డాక్టర్ ఆఫ్ ఫార్మసీ) కోర్సుకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి అనుమతి అభించింది. ఈ కోర్సు నిర్వహించుటకు కళాశాల పాటించవలసిన ప్రమాణాలు, సమకూర్చుకున్న వసతులను పరీక్షించుటకై ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధికారులు, శ్రీచైతన్య ఫార్మసీ కళాశాలను సందర్శించి విస్తృతంగా పరిశీలనలు జరిపారు. ఫార్మా.డీ కోర్సు నిర్వహించుటకు శ్రీచైతన్య ఫార్మసీ కళాశాల సమకూర్చుకొన్న ప్రమాణాలకు, వసతులకు సంతృప్తి చెందిన అధికారులు, అనుమతులను జారీ చేశారని కళాశాల సెక్రెటరి & కరస్పాండెంట్ శ్రీ ముద్దసాని రమేష్ రెడ్డి గారు తెలిపారు. ఈ కోర్సు నిర్వహణ కొరకై 500 పడకల వసతి గల నాణ్యమైన ఆసుపత్రి ముఖ్య భూమిక నిర్వహించబోతున్నందున, కరీంనగర్‌లోని ప్రతిష్ఠాత్మక మైన చల్మెడ ఆనందరావు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లోని 1000 పడకల ఆసుపత్రిని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలకు అనుసంధానిస్తూ, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతులను జారీ చేసిందని, 6 సంవత్సరాల ఫార్మా.డి కోర్సును చదవబోయే విద్యార్థులు రెండో సంవత్సరం నుండి, ఆసుపత్రిలోని రోగులకు ఇచ్చే ఔషదాల గుణాల పై సమగ్ర విజ్ఞానాన్ని ప్రయోగశాలలలో విశ్లేషించి, పాఠ్యాంశాలకు అనుగుణంగా పరిశోధిస్తూ, శిక్షణ తీసుకోవలసి ఉంటుందని శ్రీ రమేష్‌రెడ్డి తెలిపారు. ఔషధ రంగంలోనే అత్యున్నతమైనదిగా పేర్కొనే ఫార్మా.డి కోర్సును. శ్రీచైతన్య ఫార్మసీ కళాశాలలో ప్రారంభిస్తున్నందున, ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని శ్రీ ముద్దసాని రమేష్‌రెడ్డి గారు తెలిపారు.